బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతలకు గుర్తులు ఈవిధంగా ఇప్పటి వరకు చూస్తున్నారు. ఇంత శ్రేష్ఠ విశేషాత్మలు. అర్థమైందా!

వర్తమాన సమయంలో పూజ్యులే భవిష్య పూజ్యులు. వీరినే విశేషాత్మలు, నెంబర్‌వన్ అని అంటారు. కనుక పరిశీలించుకోండి. బ్రహ్మాబాబా యొక్క కథ చెప్తున్నాను కదా! ఇప్పుడు ఇంకా కూడా మిగిలిపోయింది. బ్రహ్మాబాబా యొక్క ఈ విశేషతను సదా ఎదురుగా ఉంచుకోండి. ఇతర ఏ విషయాలలోకి వెళ్ళకండి, విశేషతలను చూడండి మరియు వర్ణన చేయండి. ప్రతి ఒక్కరికి విశేషత యొక్క గొప్పతనాన్ని వినిపించి విశేషంగా తయారుచేయండి. తయారుచేయటం అంటే స్వయం విశేషంగా అవ్వటం. అర్థమైందా? మంచిది.

**నలువైపుల ఉన్న నెంబర్‌వన్ విశేషాత్మలందరికీ, బ్రాహ్మణజీవితం యొక్క విశేషాత్మలందరికీ, సదా బ్రహ్మాబాబాను ఎదురుగా ఉంచుకుని సమానంగా అయ్యే పిల్లలకు, అనాది తండ్రి, ఆది తండ్రి రెండు రూపాల ద్వారా సర్వ సాలిగ్రామాలకు మరియు సాకారి బ్రాహ్మణాత్మలకు స్నేహపూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ధైర్యం యొక్క రెండవ అడుగు - సహనశీలత....30-1-88
### (బ్రహ్మాబాబా యొక్క జీవితకథ)

సర్వుల స్నేహి, సర్వశక్తివంతుడైన బాబా తన మహావీరులైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సర్వశక్తివంతుడైన బాబా తన మొదటి శ్రేష్ఠ రచనను చూస్తున్నారు. మొదటి రచన బ్రాహ్మణుల రచన. ఆ మొదటి రచనలో బ్రహ్మాని మొదటి నెంబర్ అని అంటారు. మొదటి రచనలో మొదటి నెంబర్ అయిన కారణంగానే బ్రహ్మాను ఆదిదేవుడు అని అంటారు. ఆదిదేవ్ అనే పేరుతో ఈ ఆబూ పర్వతంపై స్మృతిచిహ్నం కూడా ఉంది. ఆదిదేవుడు అంటే ఆదిరచయిత అని కూడా అంటారు మరియు ఆదిదేవుడు అంటే నూతన సృష్టి ఆదిలో మొదటి నెంబర్ దేవుడు అని అర్థం. శ్రీ కృష్ణుని రూపంలో మొదటి దేవాత్మగా బ్రహ్మాయే అవుతారు. అందువలన నూతన సృష్టి ఆది యొక్క ఆదిదేవుడు అని అంటారు. సంగమయుగంలో కూడా ఆది రచన యొక్క మొదటి నెంబర్ అంటే ఆదిదేవుడు అని అనండి లేదా బ్రాహ్మణాత్మల రచయిత బ్రహ్మా అని అయినా అనండి ఎలాగైనా కానీ ఈ సంగమయుగం మరియు సృష్టి యొక్క ఆది - రెండు సమయాలలో ఆది ఆత్మ కనుక ఆదిదేవుడు అని అంటారు.

బ్రహ్మాయే మొదటగా కర్మాతీతఫరిస్తా అవుతారు. బ్రహ్మా నుండి ఫరిస్తా మరియు ఫరిస్తా నుండి దేవత. ఇలా అన్నింటిలో నెంబర్‌వన్. ఇలా నెంబర్‌వన్ ఎందుకు అయ్యారు? ఏ విధి ద్వారా నెంబర్‌వన్ సిద్ధిని పొందారు? బ్రాహ్మణాత్మలైన మీరందరు కూడా బ్రహ్మానే అనుసరించాలి. ఏమి అనుసరించాలి? బ్రహ్మా యొక్క మొదటి అడుగు - సమర్పణత అని ఇంతకు ముందు చెప్పాను. మొదటి అడుగులో కూడా అన్ని రూపాలతో సమర్పణ అయ్యి చూపించారు. రెండవ అడుగు - సహనశీలత. సమర్పణ అయ్యారు కనుక బాబా ద్వారా శ్రేష్ఠ వారసత్వం అయితే లభించింది కానీ ప్రపంచం వారి ద్వారా ఏమి లభించింది? అందరికంటే ఎక్కువగా నిందలు

Created by Universal Document Converter

వర్షం ఎవరిపై పడింది? ఆత్మలైన మీకు కూడా నిందలు వచ్చాయి లేదా హత్యాచారం జరిగింది కానీ ఎక్కువ క్రోధం లేదా నిందలు బ్రహ్మాబాబాపైనే వేసారు. లౌకిక జీవితంలో ఎప్పుడూ కూడా ఒక అశుద్ధ మాట కూడా వినలేదు కానీ బ్రహ్మగా అయిన తర్వాత అశుద్ధమాటలు(తిట్లు) వినటంలో కూడా నెంబర్‌వన్‌గా అయ్యారు. అందరికంటే ఎక్కువగా సర్పులతో స్నేహి జీవితాన్ని గడిపారు కానీ లౌకిక జీవితంలో ఎంతగా సర్పులకు స్నేహిగా ఉన్నారో అంతగా ఈ అలౌకిక జీవితంలో సర్పులకు శత్రువు అయ్యారు. పిల్లలపై హత్యాచారం జరిగింది అంటే పరోక్షంగా బాబాపై కూడా హత్యాచారం జరిగినట్లే కదా! కానీ సహనశీలతా గుణం ద్వారా లేదా సహనశక్తి యొక్క ధారణ ద్వారా సదా నవ్వుతూ ఉండేవారు, ఎప్పుడూ వాడిపోలేదు.

ఎవరైనా ప్రశంసిస్తే నవ్వుతూ ఉండటాన్ని సహనశీలత అని అనరు. కానీ శత్రువుగా అయ్యి, క్రోధితులుగా అయ్యి తిట్ల వర్షం కురిపించినా కానీ ఆ సమయంలో కూడా సదా నవ్వుతూనే ఉండాలి. సంకల్పమాత్రంగా కూడా వాడిపోయే గుర్తులు ముఖంలో ఉండకూడదు. దీనినే సహనశీలత అని అంటారు. శత్రువు అయిన ఆత్మను కూడా దయాభావనతో చూడటం, మాట్లాడటం, సంపర్కంలోకి రావడాన్నే సహనశీలత అని అంటారు. స్థాపనాకార్యంలో, సేవాకార్యంలో అప్పుడప్పుడు చిన్న, అప్పుడప్పుడు పెద్ద తుఫానులు వచ్చాయి. పెద్ద పర్వతాన్ని కూడా చేతితో ఒక చిన్న బంతి వలె తీసుకువచ్చాడు అని స్మృతిచిహ్న శాస్త్రాలలో మహావీర్ హనుమంతుని గురించి చూపిస్తారు కదా! అలాగే ఎంత పెద్ద పర్వతంలాంటి సమస్య అయినా, తుఫాను అయినా, విఘ్నం అయినా కానీ పర్వతం అంటే పెద్ద విషయాన్ని చిన్న ఆటబొమ్మగా చేసుకుని ఆట వలె దాటేశారు మరియు పెద్ద విషయాన్ని సదా తేలికగా చేసుకుని స్వయం కూడా తేలికగా ఉన్నారు మరియు ఇతరులను కూడా తేలికగా చేసారు. దీనినే సహనశీలత అంటారు. చిన్న రాయిని పర్వతంగా కాదు కానీ పర్వతాన్ని బంతిగా చేసుకున్నారు. విస్తారాన్ని సారంలోకి తీసుకురావటమే సహనశీలత. విఘ్నాలను, సమస్యలను స్వయం యొక్క మనస్సులో లేదా ఇతరుల ముందు విస్తారం చేయటం అంటే పర్వతంగా చేసుకోవటం. విస్తారంలోకి వెళ్ళకుండా క్రొత్తదేమీ కాదు అని బిందువు పెట్టి బిందువుగా అయ్యి ముందుకు వెళ్ళాలి దీనినే విస్తారాన్ని సారంలోకి తీసుకురావటం అని అంటారు. బ్రహ్మాబాబా సమానంగా సహనశీల శ్రేష్టాత్మ సదా జ్ఞానం, యోగం యొక్క సారంలో స్థితులై విస్తారాన్ని, సమస్యలను, విఘ్నాలను కూడా సారంలోకి తీసుకువస్తుంది. ఎలా అయితే సుదూర మార్గంలో వెళ్ళటంలో సమయం, శక్తులు సమాప్తి అయిపోతాయి అంటే ఎక్కువ ఖర్చు అవుతాయి. అలాగే విస్తారం అంటే సుదూర మార్గంలో వెళ్ళటం; సారం అంటే అడ్డదారిలో వెళ్ళటం. ఇద్దరూ వెళ్తారు కానీ అడ్డదారిలో వెళ్ళేవారికి సమయం, శక్తులు రక్షించబడతాయి కనుక నిరాశ పడరు, బలహీనం అవ్వరు, సదా మజాలో నవ్వుతూ దాటేస్తారు దానినే సహనశీలత అని అంటారు.

సహనశీలశక్తి ఉన్నవారు ఏమిటి ఇలా కూడా జరుగుతుందా! అని ఎప్పుడూ భయపడరు. సదా సంపన్నంగా ఉన్న కారణంగా జ్ఞానం యొక్క, స్మృతి యొక్క లోతులకి వెళ్తారు. భయపడేవారు ఎప్పుడు లోతులకు వెళ్ళలేరు. సారంలో ఉండేవారు సదా నిండుగా ఉంటారు, అందువలన నిండుగా, సంపన్నంగా ఉండే వస్తువు లోతుగా ఉంటుంది. విస్తారం గలవారు ఖాళీగా ఉంటారు అందువలన ఖాళీ ఉన్న వస్తువు సదా ఊగుతూ, తొణుకుతూ ఉంటుంది. అదేవిధంగా విస్తారం

Created by Universal Document Converter

చేసేవారు ఇది ఎందుకు, ఇది ఏమిటి, ఇలా కాదు అలా, ఇలా అవ్వకూడదు......ఇలా సంకల్పాలలో కూడా తొణుకుతూ ఉంటారు మరియు మాటలో కూడా అందరి ముందు ఊగుతూ ఉంటారు. ఎవరైతే హద్దుమీరి ఊగిపోతూ ఉంటే ఏమౌతుంది? ఆవేశపడతారు, ఇలా స్వయమే ఊగుతారు, స్వయమే ఆవేశపడతారు మరియు స్వయమే మరలా అలసిపోతారు. సహనశీలత ఉన్నవారు ఈ అన్ని విషయాల నుండి రక్షించబడతారు. అందువలన సదా మజాలో ఉంటారు, ఊగరు, ఎగురుతారు.

రెండవ అడుగు - సహనశీలత. ఇలా బ్రహ్మాబాబా నడిచి చూపించారు. సదా స్థిరంగా, అచంచలంగా, సహజస్వరూపంలో మజాలో ఉండేవారు, శ్రమతో కాదు. దీని అనుభవం 14 సంవత్సరాలు తపస్సు చేసిన పిల్లలు చేసుకున్నారు. 14 సం॥లు 14 సంవత్సరాలుగా అనిపించాయా లేదా కొన్ని ఘడియలుగా అనిపించాయా? మజాగా ఉన్నారా లేక శ్రమ అనిపించిందా? స్థూల శ్రమ యొక్క పరీక్షలు కూడా చాలా పెట్టాకరు. గారంగా పెరిగి వచ్చిన వారు ఎక్కడ మరియు పేడతో పిడకలు కూడా చేసేవారు ఎక్కడ! మెకానిక్‌గా కూడా చేశారు, చెప్పులు కుట్టే మాదిగలుగా కూడా చేశారు, తోటమాలిగా కూడా చేసారు. కానీ శ్రమ అనిపించిందా లేదా మజాగా అనిపించిందా? అన్నింటినీ దాటారు కానీ సదా మజా జీవితంగా అనుభవం చేసుకున్నారు. అయోమయం అయిన వారు పారిపోయారు మరియు ఎవరైతే మజాలో ఉన్నారో వారు అనేకులకు మజా జీవితాన్ని అనుభవం చేయిస్తున్నారు. ఇప్పుడు కూడా ఆ 14 సంవత్సరాలు రిపీట్ చేస్తే ఇష్టమే కదా! ఇప్పుడైతే సేవాకేంద్రంలో ఒకవేళ కొద్దిగా స్థూలపని చేయాల్సి వస్తే; దీని కోసమే సన్యాసం చేసానా, మేము ఈ పని కోసమే ఉన్నామా? అని అనుకుంటారు. మజాతో జీవించడాన్నే బ్రాహ్మణజీవితం అంటారు. స్థూల సాధారణ పని అయినా, వేల మంది సభలో వేదికపై ఉపన్యాసం చెప్పవలసి వచ్చినా రెండూ మజాతో చేయాలి. దీనినే మజా జీవితాన్ని జీవించటం అంటారు. అయోమయం అవ్వకూడదు. సమర్పణ అవ్వటం అంటే ఇవన్నీ చేయాల్సి ఉంటుందని నేను అనుకోలేదు, నేను టీచర్ అయ్యి వచ్చాను, ఈ స్థూల పని కోసం సన్యాసం చేసానా, బ్రహ్మాకుమారీ జీవితం అంటే ఇదేనా? ఇలా అనుకోవటాన్నే అయోమయ జీవితం అంటారు.

బ్రహ్మాకుమారి అవ్వటం అంటే మనస్సు యొక్క మజాలో ఉండటం, స్థూల మజాలలో ఉండటం కాదు. మనస్సు యొక్క మజా ద్వారా ఏ పరిస్థితిలోనైనా, ఏ కార్యంలోనైనా అయోమయం అవ్వడాన్ని మజాలోకి మార్చుకుంటారు మరియు మనస్సులో అయోమయం అయ్యేవారు శ్రేష్టసాధనాలు ఉన్నప్పటికీ, స్పష్టమైన విషయం అయినప్పటికీ సదా స్వయం అయోమయంలో ఉంటారు కనుక స్పష్ట విషయాన్ని కూడా అయోమయం చేసేస్తారు. మంచి సాధనాలు ఉన్నప్పటికీ సాధనాల ద్వారా మజా పొందలేరు. ఇది ఎలా అవుతుంది, ఇలా కాదు, అలా అవుతుంది - ఇలా స్వయం కూడా అయోమయం అవుతారు, ఇతరులను కూడా అయోమయం చేసేస్తారు. అయోమయమే సూత్రం అయితే అన్నీ కష్టంగానే అనిపిస్తాయి అని అంటారు కదా! అదేవిధంగా ఇటువంటి వారు మంచి విషయాలలో కూడా అయోమయం అయిపోతారు మరియు భయపడే విషయాలలో కూడా అయోమయం అయిపోతారు. ఎందుకంటే వృత్తి అయోమయం అయిపోయింది, మనస్సు అయోమయం అయితే వృత్తి యొక్క ప్రభావం స్వతహాగానే దృష్టిపై పడుతుంది మరియు దృష్టి కారణంగా సృష్టి కూడా అయోమయంగా కనిపిస్తుంది. బ్రహ్మాకుమారీ జీవితం అంటే

Created by Universal Document Converter

బ్రహ్మాబాబా సమానంగా ఆనందకర జీవితం. కానీ దీనికి ఆధారం సహనశీలత. సహనశీలతకు ఇంత విశేషత ఉంది. ఈ విశేషత కారణంగానే బ్రహ్మాబాబా సదా స్థిరంగా, అచంచలంగా ఉన్నారు.

రెండు రకాలైన సహనశీలత యొక్క పరీక్షల గురించి చెప్పాను. మొదటి పరీక్ష - ప్రజల ద్వారా తిట్లు మరియు హత్యాచారం. రెండవ పరీక్ష - యజ్ఞ స్థాపనలో రకరకాలుగా వచ్చిన విఘ్నాలు. మూడవ పరీక్ష - కొంతమంది బ్రాహ్మణ పిల్లలు కూడా ట్రైటర్‌గా (అక్కడ మాటలు ఇక్కడ, ఇక్కడి మాటలు అక్కడ చెప్పేవారు) అవ్వటం, మరియు చిన్న చిన్న విషయాలలో అసంతుష్టతను ఎదుర్కోవలసి రావటం. కానీ వీటిలో కూడా సదా అసంతుష్టతను సంతుష్టం చేసే భావన ద్వారా వారిని పరవశులుగా భావించి సదా కళ్యాణకారి భావన ద్వారా, సహనశీలత యొక్క శాంతిశక్తి ద్వారా ప్రతి ఒక్కరిని ముందుకు తీసుకువెళ్ళారు. ఎదుర్కొనేవారిని కూడా మధురత మరియు శుభబావన, శుభకామన ద్వారా సహనశీలత యొక్క పాఠాన్ని చదివించారు. దాని ద్వారా ఈరోజు ఎదుర్కునేవారు, రేపు క్షమించమని అడిగేవారు. వారి నోటి నుండి కూడా బాబా అంటే బాబాయే అనే మాట వచ్చేది. దీనినే సహనశీలత ద్వారా ఫెయిల్ అయిన వారిని కూడా పాస్ చేసి విఘ్నాలను దాటడం అని అంటారు. రెండవ అడుగు ఏమిటో విన్నారా? వినటం ఎందుకు? అడుగుపై అడుగు వేసేటందుకు. తండ్రిని అనుసరించడం అంటే బాబా సమానంగా అవ్వటం అని దీనినే అంటారు. సమానంగా తయారవ్వాలా లేక కేవలం దూరం నుండే చూడాలా? వీరులు కదా? పంజాబ్ మరియు మహారాష్ట్ర ఇద్దరు వీరులు కదా? అందరు వీరులు. దేశ,విదేశాల వారందరు స్వయాన్ని మహావీరులు అంటున్నారు. ఎవరినైనా కానీ కాలిబలం అని అంటే ఒప్పుకుంటారా? అంటే అందరు స్వయాన్ని మహావీరులుగా అనుకుంటున్నారు అని రుజువైంది. మహావీరులు అంటే బాబా సమానంగా అవ్వటం. అర్థమైందా? మంచిది.

**దేశ, విదేశాలలో బాబా సమానంగా అయిన వారికి, సదా బుద్ధి ద్వారా సమర్పితం అయిన ఆత్మలకు, సదా ప్రతి పరిస్థితిలో ప్రతి వ్యక్తితో సహనశీలిగా అయ్యి ప్రతి పెద్ద విషయాన్ని చిన్నదిగా చేసుకుని సహజంగా దాటేవారికి, సదా విస్తారాన్ని సారరూపం ద్వారా సారంలోకి తీసుకువచ్చేవారికి, సదా బ్రాహ్మణజీవితం యొక్క మజా జీవితం జీవించేవారికి, ఇలా బాబా సమానంగా అయ్యే మహావీర్ శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క సమానభవ యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బ్రహ్మాతల్లి - తండ్రికి తన బ్రాహ్మణపిల్లలపై ఉన్నరెండు శుభ ఆశలు......3-2-88

సర్వుల యొక్క సర్వ ఆశలను పూర్తి చేసే బాప్‌దాదా తన శుభ ఆశాదీపాలైన పిల్లలకు హృదయపూర్వక స్నేహం యొక్క గొప్పతనం తెలియచేస్తూ అన్నారు -

ఈరోజు విశ్వంలోని సర్వాత్మల యొక్క సర్వ ఆశలను పూర్తి చేసే బాప్‌దాదా తన శుభ ఆశల యొక్క ఆత్మిక దీపాలను చూస్తున్నారు. ఎలా అయితే బాబా సర్వుల యొక్క శుభ ఆశలను పూర్తి చేసేవారో అలాగే పిల్లలు కూడా బాబా యొక్క శుభ ఆశలను పూర్తి చేసేవారు. బాబా పిల్లల యొక్క ఆశలను పూర్తి చేస్తారు మరియు పిల్లలు బాబా యొక్క ఆశలను పూర్తి చేస్తారు. బాబాకి పిల్లలపై ఉన్న శుభ ఆశలు ఏమిటో తెలుసు కదా? ప్రతి ఒక బ్రాహ్మణాత్మ బాబా యొక్క ఆశలదీపం. దీపం అంటే సదా వెలుగుతూ ఉండే జ్యోతి. సదా వెలుగుతూ ఉండే దీపం ప్రియంగా అనిపిస్తుంది.

Created by Universal Document Converter